

"ఏమంటావురా?"

"నాకు ఆ అమ్మాయి నచ్చలేదు అన్నాను-అంతే! ఇక నన్ను విసిగించకండి."

"పిల్ల చక్కగా ఉంది. చదువుకొంది. మంచి కుటుంబం-ఆస్తిపాస్తులున్నాయి. ఇందులో నీకు నచ్చనిదేముంది బాబూ?"

రాజేశ్ (రాజేశ్వరరావు) ససేమిరా ఒప్పుకోలేదు. ఎన్ని సంబం

# రంగుల కల

— డాక్టర్ జె. భాగ్యలక్ష్మి



ధాలు చూసినా ఏదో వంక పెడు
తూనే ఉన్నాడు. ఒక పిల్లను
'లావు' అన్నాడు. ఇంకో అమ్మా

యిని 'మరీ సన్నం- ఎముకల
పోగు' అన్నాడు. మూడో
అమ్మాయి 'కళ్ళు మరీ చిన్నవ'ట.

నాలుగో సంబంధంలో అమ్మాయి 'రాక్షసిబొగ్గులాంటి నలుప'ట.

"ఇలా వంకలు పెట్టావంటే చివరికి నీకు పెళ్ళికావడమే కష్టమై పోతుంది" అని విసుక్కున్నాడు తండ్రి.

"ఏమైనా ఇది నా జీవితానికి సంబంధించిన విషయం. నా ఆశ యాలకు తగిన అమ్మాయి దొరికే వరకూ నేను పెళ్ళి చేసుకోను."

"ఆశయాలట-ఆశయాలు! వీడు పెద్ద నలకూబరుడు కాబోలు! జుల పాలూ వీడూను" అని తండ్రిగారు గొణుక్కుంటూ వెళ్ళిపోయారు.

"నువ్వేమైనా చెప్పమ్మా! నా భార్య కాదగిన పిల్లకు ఏ లోపం ఉండటానికి వీల్లేదు. నిద్దట్లో నుంచి లేపి నిల్చోబెడితే 'బ్యూటీ క్వీన్'గా పోటీ లేకుండా సెలెక్ట్ కావాలి."

"ఏమిటోరా నీ వెర్రి! ఇప్పుడు మనమనుకుంటున్న పిల్లకు ఏం లోటు?"

"కళ్ళజోడమ్మా - కళ్ళజోడు! భూతద్దాలలాంటి అద్దాలు. ఇప్పుడే ఇలా ఉంది-ఇంక కొన్నాళ్ళకు పూర్తిగా గుడ్డిదయితే...."

"ఛా-అవేం మాటలురా! కళ్ళ జోడున్న వాళ్ళందరూ గుడ్డివాళ్ళే నేమిటి? మీ నాన్నగారికి లేవా, నాకు లేవా-కళ్ళద్దాలు?"

"మీ సంగతి వేరు. వయసు మళ్ళాక ఎవరైనా పెట్టుకోవలసి వస్తుంది."

మొత్తానికి ఆ సంబంధమూ తిర గ్గొట్టాడు రాజేశ్.

చివరకు అతను మెచ్చిన సంబంధాన్నే చేసారు తల్లి దండ్రులు.

ఆ అమ్మాయి రాజేశ్ కలలకు తగినట్లుగా అందంగా, అజంతా బొమ్మలా ఉంది. ధనవంతుల గారాలపట్టి. అల్ట్రా మోడరన్‌గా ఉంది. పెళ్ళయిన మూడో రోజే హానీమూన్‌కు బయలుదేరారు దంపతులు.

బెంగుళూరులో ఖరీదైన హోటల్లో దిగారు. స్నానం, భోజనం, కబుర్లు అయ్యాక, "చాలా రాత్రయింది" అన్నాడు రాజేశ్.

"మీరు పడుకోండి. నేను డ్రెస్ ఛేంజి చేసుకు వస్తాను" అంటూ తను డ్రెస్సింగ్ టేబిల్ దగ్గరకు వెళ్ళింది.

రాజేశ్ బద్ధకంగా వొళ్ళు విరుచు కొని పడుకున్నాడు. ఐదు నిముషా లకు నవ వధువు వస్తున్న అడుగుల చప్పుడు!

కళ్ళు తెరచి చూసాడు. గులాబీ రంగు నైటు గౌనులో ఒంపుల వయ్యారి.... 'అరె! అదేమిటి? ఆ కళ్ళజోడు?'

"నీకు కళ్ళజోడుందా?" అన్నాడు ఎలాగో గొంతు పెగల్చు కొని.

"అఫ్‌కోర్స్! అది లేకపోతే రెండు గజాల దూరంలో వస్తువులు కూడా స్పష్టంగా కనిపించవు నాకు."

"మరి....పగలంతా?...."

"కాంటాక్ట్ లెన్స్ వాడుతాను. రాత్రిళ్లు అవి తీయక తప్పదుగా మరి?" మెల్లగా అంది.

రాజేశ్ అలాగే గుడ్లప్పగించి చూస్తున్నాడు.

ఆమె ఫక్కున నవ్వి పెద్ద లైట్ ఆర్పి బెడ్‌లైట్ వేసింది. నీలిరంగు రూమంతా పరచుకుంది. *


## శ్రీ బాలాజీ వైద్యశాల

**సెక్స్ స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర**

మార్వాడి గుడివద్ద, ఫోన్ : 551, తెనాలి (ఎ.పి.)

బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాస్-17.

**దీర్ఘవ్యాధులకు వుత్తమ సిద్ధ వైద్యము**



హస్త ప్రయోగంవల్ల, అతి సంభోగము వలన అంగము చిన్నదై అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక్క డోస్‌తో ఎన్నడూ, కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తిచెందు స్త్రీ, పురుషులు వాడదగినది-స్వస్థులు.) హెర్నియా (గిలక) కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి.

క్షయ, ఉబ్బస వ్యాధులకు వుచిత వైద్యం-రండి.

బ్రాంచీ: బ్రాడీపేట 5వ లైను, గుంటూరు.

బ్రాంచీలు :— తిరుపతి, నెల్లూర్లలో త్వరలో తెరువబడును.